


# కరపత్రం

SINCE 2014

శనివారం మే 10 2025 | సంపుటి :0 | సంచిక :207 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4



## శ్రీసత్యసాయి జిల్లా జవాను జమ్మూకశ్మీర్‌లో వీరమరణం

**శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన జవాను జమ్మూకశ్మీర్‌లో వీరమరణం పొందారు.**

గోరంట్ల: శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన జవాను జమ్మూకశ్మీర్‌లో వీరమరణం పొందారు. గోరంట్ల మండలం గడ్డంతండా పంచాయతీ కల్లితండాకు చెందిన మురళీనాయక్ మృతిచెందినట్లు కుటుంబసభ్యులకు శుక్రవారం ఉదయం సమాచారం అందింది. సరిహద్దులో చొరబాటు దారుల కాల్పుల్లో ఆయన మృతిచెందినట్లు అధికారులు వారికి తెలిపారు.

2022లో అగ్నివీర్ జవానుగా సైన్యంలో చేరిన మురళీనాయక్.. రెండు రోజుల క్రితం వరకు నాసిక్‌లో విధులు నిర్వర్తించారు. భారత్-పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఆర్మీ అధికారులు ఆయన్ను నాసిక్ నుంచి జమ్మూకశ్మీర్‌కు పిలిపించారు. ఈ క్రమంలో శుక్రవారం తెల్లవారుజామున చొరబాటు దారుల కాల్పుల్లో మురళీనాయక్ మరణించారు. ఈ సమాచారం తెలియడంతో తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. మరోవైపు మురళీ నాయక్ తల్లిదండ్రులను సీఎం చంద్రబాబు ఫోన్‌లో పరామర్శించారు. పేజి 2లో

## ఏపీ హైకోర్టు ఆదేశాలు ఉల్లంఘన.. డిప్యూటీ కలెక్టర్‌కు సుప్రీంకోర్టు డిమోషన్

**కోర్టు ఆదేశాలు ఉల్లంఘించిన అధికారి హొదాను తగ్గిస్తూ సుప్రీంకోర్టు కీలక తీర్పును వెలువరించింది.**

దిల్లీ: కోర్టు ఆదేశాలను ఉల్లంఘించిన అధికారికి సుప్రీం కోర్టు గట్టి షాక్ ఇచ్చింది. ఆయన హొదాను తగ్గిస్తూ కీలక తీర్పును వెలువరించింది. డిప్యూటీ కలెక్టర్ తాతా మోహన్‌రావును ఎమ్మార్వోగా డిమోట్ చేస్తూ జస్టిస్ బీఆర్ గవాయి ధర్మాసనం తీర్పు వెలువరించింది.


2లో

## శంషాబాద్ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు


2లో


## నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు విరాళాలు ఇద్దాం

హైదరాబాద్: భారత్- పాకిస్థాన్ సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. పాక్ దుస్సాహసాలపై వీరోచితంగా పోరాడుతున్న భారత సైన్యానికి అండగా నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు విరాళాలు ఇవ్వాలని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ప్రతిపాదించారు. ఒక నెల వేతనాన్ని విరాళంగా ఇవ్వాలని సీఎం కోరారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో చర్చించి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విరాళాన్ని ప్రకటించనున్నారు. మరోవైపు, ఇతర పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సైతం ముందుకు రావాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.



## పాక్‌తో ఉద్రిక్తతల వేళ.. త్రివిధ దళాధిపతులతో ప్రధాని మోదీ భేటీ

ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం సాయంత్రం త్రివిధ దళాధిపతులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు.


2లో

## మిస్ వరల్డ్ పోటీలకు భద్రత కట్టుదిట్టం.. మే10న గచ్చిబౌలి స్టేడియంలో ఓపెనింగ్ సెర్మనీ






మిస్ వరల్డ్ పోటీలు.. ప్రపంచం అంతా చూసే ఈవెంట్.. ప్రపంచ సుందరీమణులతో పాటు వివిధ దేశాల ప్రతినిధులు పాల్గొనే ప్రతిష్టాత్మక పోటీలు. అలాంటి ఈవెంట్ ను తెలంగాణ ప్రభుత్వం ఎంతో ఛాలెంజింగ్ తో నిర్వహిస్తోంది. ఒకవైపు ఇండియా - పాకిస్తాన్ యుద్ధ వాతావరణంలో ఇప్పటికే ఐపీఎల్ ను వారం పాటు వాయిదా వేసింది బీసీసీఐ. దేశ వ్యాప్తంగా హై అలర్ట్ ప్రకటించారు. ఈ పరిస్థితుల్లో మిస్ వరల్డ్-2025 పోటీలను కట్టుదిట్టమైన భద్రతల నడుమ నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాతీసుకున్న మిస్ వరల్డ్ పోటీలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు మాదాపూర్ డీసీపీ వినీత్ తెలిపారు. రేపు (శనివారం, మే 10) గచ్చిబౌలి స్టేడియం లో గ్రాండ్ ఓపెనింగ్ సెర్మనీ ఉన్నందున.. ఈ కార్యక్రమనికి టూరిజం శాఖ పాస్ లు ఉన్న వారికే అనుమతి ఉంటుందని ఆయన చెప్పారు. ఈవెంట్ కు సంబంధించి ప్రెస్ మీట్ లో డీసీపీ వినీత్ మాట్లాడారు. "స్టేడియం లో జరిగే ఈవెంట్ కు 300 నుండి 350 మంది పోలీసులు బందోబస్త్ లో ఉంటారు. ఇప్పటి వరకు 103 మంది కంటెస్టెంట్స్ వచ్చినట్లు సమాచారం ఉంది. దేశ సరిహద్దులో జరుగుతున్న పరిణామాలను దృష్టిలో ఉంచుకొని టైట్ సెక్యూరిటీ ఏర్పాటు చేశాము. గచ్చిబౌలి స్టేడియం, hicc, కంటెస్టెంట్స్ బస చేసే హోటల్స్ వద్ద భద్రత కట్టుదిట్టం చేశాము. భద్రతకు సంబంధించి తెలంగాణ డీజీపీ, సైబరాబాద్ సీపీ ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తున్నారు" అని తెలిపారు.

మిగతా 2లో

## హైదరాబాద్‌లో హై అలర్ట్..

**భద్రత కట్టుదిట్టం చేయాలని పోలీసులకు ఆదేశం**


2లో

## మే 11న తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాలు

హైదరాబాద్: తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాల విడుదలకు ముహూర్తం ఖరారైంది. ఆదివారం ఉదయం 11 గంటలకు TG EAPCET ఫలితాలను సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేయనున్నారు. మే 11వ తేదీ ఉదయం 11 గంటలకు విద్యార్థులు సాధించిన ర్యాంకులు, మార్కుల జాబితాను విడుదల చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇటీవల తెలంగాణ ఎప్‌సెట్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్-ఫార్మసీ విభాగాల ప్రిలిమినరీ కీ విడుదల చేసిన అధికారులు.. తాజాగా ఫలితాల విడుదలకు రంగం సిద్ధం చేశారు.



తెలంగాణలో ఏప్రిల్ 29 నుంచి మే 4 వరకు ఈఏపీ సెట్ పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా ప్రవేశ పరీక్ష, మే 2 నుంచి 4 వరకు ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష పరీక్షలు నిర్వహించారు. దాదాపు 3లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు.

## అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు: మంత్రి పొంగులేటి



2లో

## పైలట్ గా అనుభవంతో చెప్తున్నా.. పాక్ పతనానికి అడుగు దూరంలో ఉంది: మంత్రి ఉత్తమ్

పాక్ పతనానికి చివరి అంచులో ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. భద్రతా బలగాలు లాహోర్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ ను ధ్వంసం చేశాయని, పాక్ భూభాగంలోకి వెళ్లకుండానే 100 కిలోమీటర్ల దూరం నుంచే రాఫెల్ యుద్ధ విమానం లక్ష్యాలను పేల్చేసిందని తెలిపారు.


2లో

కరపత్రం
తెలుగు దిన పత్రిక
శనివారం మే 10 2025

# ఉమ్మడి జిల్లా స్థాయి సబ్ -జూనియర్స్ నెట్ బాల్ క్రీడాకారుల ఎంపికలు



**గజ్వేల్ మే 09,కరపత్రం ప్రతినిధి**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం లోని జడ్పీహెచ్ఎస్ బాయ్స్ పాఠశాల ప్రజ్ఞాపూర్ లో ఆదివారం రోజు న ఉదయం 9 గంటలకు ఉమ్మడి జిల్లా స్థాయి సబ్ జూనియర్స్ బాల బాలికల విభాగంలో నెట్ బాల్ క్రీడాకారులను ఎంపికలు చేయనున్నట్లు ఉమ్మడి జిల్లా నెట్ బాల్ అసోసియేష న్ అధ్యక్షుడు కే పి డానియల్, ఉపాధ్యక్షులు విజయ రేఖ, ప్రధాన కార్యదర్శి రంజిత్ కుమార్ , ఒక్క ప్రకటనలో తెలిపారు. నెట్ బాల్ సెలక్షన్ లో పాల్గొనే వారు 31-5-2009 తర్వాత పుట్టిన క్రీడాకారులు ఎంపికల కు అర్హులు ఎంపికైన క్రీడాకారులు ఈనెల 15 నుండి 18 వ తేదీ వరకు జనగామ డిస్టిక్ లో జరిగే రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీల్లో పాల్గొంటారని తెలియజేయడం జరిగింది. మరిన్ని వివరాలకు 9704611361,9963996911 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# మోటార్ సైకిల్ పై అదుపుతప్పి కింద పడి వ్యక్తి మృతి



**వర్గల్ మే 09, కరపత్రం ప్రతినిధి**

టీవీఎస్ మోటార్ సైకిల్ అతివేగంగా నడపడం వల్ల అదుపుతప్పి కిందపడి వ్యక్తి మృతి చెందిన ఘటన గిర్మాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలపిన వివరాల ప్రకారం, దొంతి గ్రామానికి చెందిన దేవోల్లా పోచయ్య , తండ్రి: నరసిములు,( 70 ) శుక్రవారంఉదయం 8 గంటలకు గిర్మపూర్ గ్రామం నుండి అతని యొక్క టీవీఎస్ ఎక్సెల్ బండి పై వెళ్తుండగా మాధారం , గిర్మపూర్ గ్రామ మధ్యలో గల మూల మలుపు వద్ద తన బండిని అతివేగంగా నడపడం వల్ల అదుపు తప్పి కింద పడి అక్కడికక్కడే మృతిచెందాడు ఇట్టి విషయం పై మృతుని కుమారుడు దేవోల్లా రవి గౌరారం పోలీస్ స్టేషన్లో ఇచ్చిన పిర్యాదు పై ప్రమాదవశాత్తూ మృతి చెందినట్లు కింద కేసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరగుతుంది .

# రేణుకా ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న ఎన్ సీ సంతోష్



సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ లో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయం లో ఇటీవల అత్యంత వేగంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం వైభవంగా నిర్వహించారు శుక్రవారం శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ ఈ సందర్భంగా ప్రజ్ఞాపూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎన్ సీ సంతోష్ వారి మిత్రులను శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి, సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపి జ్ఞాపిక అందజేశారు,అనంతరం ఎన్ సీ సంతోష్ మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అంతా మంచి జరుగుతుందని ప్రజ్ఞాపూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం సుందరంగా నిర్మించడం అభినందనీయమని గౌడ సంఘం సభ్యులను అభినందించారు

# పాకిస్థాన్ నాటకాలు ఆపాలి: నిక్కీ హేలీ



**న్యూ ఢిల్లీ కరపత్రం ప్రతినిధి**

పాకిస్థాన్లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'కు ఐక్యరాజ్య సమితిలో యూఎస్ మాజీ అంబాసిడర్ నిక్కీ హేలీ మద్దతు ప్రకటించారు. 'టెర్రరిస్టులు డజన్ల కొద్దీ భారతీయులను చంపారు. ప్రతీకారం తీర్చుకోవడానికి, తనను తాను రక్షించుకోవడానికి ఇండియాకు హక్కు ఉంది. తాము బాధితులమంటూ పాకిస్థాన్ చేసే నాటకాలు ఆపాలి. ఉగ్రవాద కార్యకలాపాలకు ఏ దేశమూ సపోర్ట్ చేయకూడదు' అని ట్వీట్ చేశారు.

# హైదరాబాద్‌లో హై అలర్ట్..

## భద్రత కట్టుదిట్టం చేయాలని పోలీసులకు ఆదేశం

మొదటి పేజీ తరువాయి



హైదరాబాద్: భారత్, పాక్ ఉద్రిక్తతల వేళ హైదరాబాద్ లోని శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు బాంబ్ బెదిరింపు కాల్ తీవ్ర కలకలం రేపింది. గుర్తు తెలియని వ్యక్తి నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్ట్?లో బాంబు పెట్టామంటూ అధికారులకు మెయిల్ వచ్చింది. దీంతో వెంటనే అప్రమత్తమైన అధికారులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. హైదరాబాద్ వేదికగా మిస్ వరల్డ్ పోటీలు జరగనున్న నేపథ్యంలో విదేశాల నుంచి పోటీదారులు వస్తుండటం.. మరోవైపు ఆపరేషన్ సిందూర్ తో ఉద్రిక్తత నెలకొనడంతో.. ముందస్తు చర్యల్లో భాగంగా హైదరాబాద్‌లో హై అలర్ట్ ప్రకటించారు.

పోలీస్ యంత్రాంగం సిటీలో ఎక్కడికక్కడ నిఘా పెంచింది. నగరంలో జనసామర్థ్య ప్రదేశాలైన ఎల్బీ నగర్, వనస్థలిపురంలో రాచకొండ డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం ముమ్మర తనిఖీలు చేపట్టింది. చాలా కాలంగా ఒకే చోట పార్క్ చేసిన వెహికల్స్.. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన బస్సుల్లో సోదాలు చేపట్టారు. అనుమానస్పదంగా కనిపిస్తే అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

శనివారం (మే 10) నుంచి హైదరాబాద్ వేదికగా మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభం కానున్న నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులతో హైలెవల్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. మిస్ వరల్డ్ పోటీలకు భారీ సెక్యూరిటీ కల్పించాలని ఆదేశించారు. మిస్ వరల్డ్ పోటీదారులు విడిది చేసే కేంద్రాల్లో మూడంచెల భద్రత ఏర్పాటు చేయాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా భద్రత కట్టుదిట్టం చేయాలన్నారు.

# అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు: మంత్రి పొంగులేటి

మొదటి పేజీ తరువాయి

అర్హులైన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ నెలాఖరులోగా ప్రెస్ అకాడమీ భవనాన్ని ప్రారంభిస్తామన్నారు. ఇవాళ నాంపల్లి ప్రెస్? అకాడమీ కార్యాలయంలో వృత్తి నిర్వహణలో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలైన జర్నలిస్టులకు, వృత్తి నిర్వహణలో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు అత్యంత ప్రాధాన్యతస్తామన్నారు.విడతల వారీగా ప్రభుత్వం మంజూరు చేసిన రూ.42 కోట్లను ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి, దానిపై వచ్చే వడ్డీని జర్నలిస్టుల సంక్షేమం కోసం అకాడమి ఖర్చు చేస్తామన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి ఫిక్స్?డిపాజిట్ పై వచ్చిన వడ్డీ ఆధారంగా ఇప్పటివరకు రూ.22 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామ రెడ్డి మాట్లాడుతూ.. ఈ సమాజంలో జర్నలిస్టు వృత్తి అత్యంత కీలకమైనదన్నారు. తమ ప్రాణాలను లెక్క చేయకుండా జర్నలిస్టులు సమాచారాన్ని ప్రజలకు అందిస్తున్నారని తెలిపారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ .. ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి నిధులను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి పాల్గొన్నారు.నకిరేకల్‌లో భారత్ ఆర్మీకి మద్దతుగా ర్యాలీ

నల్గొండ జిల్లా నకిరేకల్ లో ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు . ఈ మేరకు విద్యార్థులు, పోలీసులతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని ప్రభుత్వ ఆసుపత్రి నుండి మెయిన్ సెంటర్ వరకు భారీ ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీ చామల కిరణ్?కుమార్?రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేలు, ఎమ్మెల్సీలు నెలికంటి సత్యం, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి , జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తదిరులు పాల్గొన్నారు.

# పైలట్ గా అనుభవంతో చెప్తున్నా.. పాక్ పతనానికి అడుగు దూరంలో ఉంది: మంత్రి ఉత్తమ్

మొదటి పేజీ తరువాయి

రాఫెల్ ను కూల్చేశామని పాక్ అసత్య ప్రచారం చేస్తోందని అన్నారు. తనకున్న సమాచారం ప్రకారం.. పెద్ద పెద్ద గుండ్ల లాంటి సామర్థ్యం ఉన్న బాంబులతో కాల్పులు జరిపి అమాయకులపై దాడి చేసిందని అన్నారు. కానీ ఇండియా భూభాగం నుండే దాడి చేసి డైరెక్ట్ హిట్టింగ్ లో సక్సెస్ అయ్యిందని చెప్పారు.

ఈ సందర్భంగా సైన్యంలో పనిచేసిన అనుభవాలను పంచుకున్నారు మంత్రి ఉత్తమ్. మిగ్ 21 , మిగ్ 23 ఫైటర్ జెట్ పైలెట్ గా పని చేశానని అన్నారు. శబ్దానికంటే రెండున్నర రెట్ల వేగంతో మిగ్ జెట్ లు దూసుకుపోతాయని, స్పీడ్ పెరిగే కొద్దీ వింగ్స్ వెనక్కు వెళ్తాయని తెలిపారు. రన్నింగ్ లో స్పీడ్ పెరిగే కొద్దీ రాకెట్ షేప్ లో మిగ్ మిషన్ కనిపిస్తుందని చెప్పారు. భారత్ సైనిక సామర్థ్యంతో పోల్చితే పాక్ ఎక్కడా తూగలేదని, యుద్ధానికి ఇలాగే కాలు దువ్వితే తీవ్ర నష్టం తప్పదని అన్నారు. అవసరమైతే తాను యుద్ధంలో పాల్గొంటానని ఈ సందర్భంగా చెప్పారు.

**హిందూ ముస్లింల మధ్య విభేదాలు పెంచేందుకే దాడి:**

పాక్ కాల్పులు జరిపిన ప్రాంతాల్లో సుదీర్ఘ కాలం పాటు పని చేశానని అన్నారు ఉత్తమ్. ఉగ్రవాదులు చర్య అమానవియమని మండిపడ్డారు. ఇంట్లో చొరబడి దాడులు చేసిన పాక్ కు బుద్ధిచెప్పడం తప్పనిసరి చర్య అని అభిప్రాయం వ్యక్తం చేశారు. హిందూ ముస్లిం మధ్య విభేదాలు పెంచాలని ఈ దాడికి పాల్పడినట్లు తెలిపారు. పహల్గాం దాడి పాక్ ప్రేరేపిత చర్య అని చెప్పిన మంత్రి.. పాకిస్తాన్ TRF (The Resistent Front) కు మద్ధతు పలుకుతూ ఉగ్రవాదులను పోషిస్తోందని అన్నారు.

**పాక్ ఆర్థికంగా కూలిపోయే పరిస్థితి:**

పాక్ తయారు చేసుకున్న ఉగ్రవాదంతో వారే ఇబ్బంది పడుతున్నారని మంత్రి ఉత్తమ్ అన్నారు. అంతర్గత కలహాలతో అభివృద్ధి కుదేలైందని, పాక్ ఆర్థికంగా కుప్పకూలే పరిస్థితిలో ఉందని అన్నారు. పాకిస్తాన్ జమ్మూపైన అటాక్ చేసిందని, పూంఛ్ ఉరి లో కాల్పులకు పాల్పడ్డారని చెప్పారు. గురువారం (మే 8) దాడుల్లో ఇండియన్ ఆర్మీ ముగ్గురు పాక్ పైలెట్లను కూల్చేశారని, ఒకరు ఇండియాకు చిక్కినట్లు చెప్పారు.

# ఏపీ హైకోర్టు ఆదేశాలు ఉల్లంఘన.. డిప్యూటీ కలెక్టర్‌కు సుప్రీంకోర్టు డిమోషన్

మొదటి పేజీ తరువాయి

గతంలో ఏపీ హైకోర్టు ఆదేశాలు ఉల్లంఘించిన మోహన్ రావుపై చర్యలు తీసుకోవాలంటూ ఏపీ సీఎస్‌కు ఆదేశాలు ఇచ్చింది. అధికారులు చట్టానికి అతీతులమనే భావన తగదని ఈ సందర్భంగా జస్టిస్ గవాయి ధర్మాసనం వ్యాఖ్యానించింది.

గతంలో గుంటూరు తహసీల్దారుగా పనిచేసిన తాతా మోహన్‌రావుకు గుంటూరులోని ఒక ప్రాంతంలో ఆక్రమణలను తొలగించవద్దని 2013 డిసెంబర్ 11న హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయితే, హైకోర్టు ఆదేశాలను ఆయన ఉల్లంఘించి 2014లో ఆక్రమణల్ని తొలగించారు. దీంతో ప్రస్తుతం డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొందిన మోహన్ రావుకు హైకోర్టు రెండు నెలలు జైలు శిక్ష విధించింది. హైకోర్టు తీర్పును ఆయన సుప్రీంకోర్టులో సవాల్ చేయగా.. ఆ పిటిషన్‌పై విచారణ జరిపిన ధర్మాసనం తీవ్రంగా స్పందించింది. కోర్టు ఆదేశాలను ఉల్లంఘించిన మోహన్‌రావుకు తహసీల్దార్‌గా డిమోషన్ కల్పిస్తూ ఆదేశాలు జారీచేసింది.

# పాక్‌తో ఉద్రిక్తతల వేళ.. త్రివిధ దళాధిపతులతో ప్రధాని మోదీ భేటీ

మొదటి పేజీ తరువాయి

భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమైన విషయం తెలిసిందే. ఈ పరిణామాల నడుమే ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం సాయంత్రం త్రివిధ దళాధిపతులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. డ్రోన్లు, క్షిపణులతో పాకిస్థాన్ దాడులకు తెగబడటం.. భారత్ సైతం వాటిని దీటుగా తిప్పికొట్టిన తరుణంలో ఈ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సమావేశంలో సీడీఎస్ అనిల్ చౌహాన్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ కూడా పాల్గొన్నారు. అంతకుముందు కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్, హోంశాఖలోని సీనియర్ అధికారులతో భేటీ అయ్యారు. సరిహద్దుల్లో, విమానాశ్రయాల్లో భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు.

# శ్రీసత్యసాయి జిల్లా జవాను జమ్మూకశ్మీర్‌లో వీరమరణం

మొదటి పేజీ తరువాయి

మంత్రి సవిత కల్లితండాకు వెళ్లి తల్లిదండ్రులను ఓదార్చారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.5లక్షల చెక్కును మురళీనాయక్ తల్లిదండ్రులకు ఆమె అందజేశారు.

**తెలుగు రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు, రేవంత్ దిగ్భ్రాంతి**

దేశ రక్షణలో సైనికుడు మురళీనాయక్ ప్రాణాలు కోల్పోవడం విషాదకరమని ఏపీ సీఎం చంద్రబాబుఅన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళీనాయక్‌కు నివాళులు అర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయన కుటుంబసభ్యులకు సీఎం తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మరోవైపు, సైనికుడు మురళీ నాయక్ మృతి పట్ల తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించిన ఆయన.. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**ఆ త్యాగం చరిత్రలో నిలిచిపోతుంది: బండి సంజయ్**

జవాన్ మురళీ నాయక్ మృతి పట్ల కేంద్రమంత్రి బండి సంజయ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జవాన్ తండ్రి శ్రీరామ్‌తో ఫోన్‌లో మాట్లాడి ఓదార్చి, ధైర్యం చెప్పారు. కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మురళీ నాయక్ త్యాగం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. మురళీ వీరమరణాన్ని యావత్ భారత్ గుర్తుంచుకుంటుందని వ్యాఖ్యానించారు.

# శంషాబాద్ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు వచ్చింది. విమానాశ్రయంలో బాంబు పెట్టినట్లు అధికారులకు ఈ-మెయిల్ ద్వారా సమాచారం అందింది. దీంతో అప్రమత్తమైన పోలీసులు, సీఐఎస్ఎఫ్ సిబ్బంది డాగ్, బాంబ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేస్తున్నారు. ఇది ఫేక్ బెదిరింపు ఈ- మెయిలా? ఎక్కడి నుంచి వచ్చింది? ఎవరు పెట్టారనే కోణంలోనూ అధికారులు విచారణ చేస్తున్నారు.

మరోవైపు, భారత్- పాక్ సరిహద్దుల్లో నెలకొన్న తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఇప్పటికే శంషాబాద్ విమానాశ్రయంలో అధికారులు భద్రతను కట్టుదిట్టం చేసిన విషయం తెలిసిందే. సీఐఎస్ఎఫ్ బలగాల పర్యవేక్షణను పెంచారు. 24 గంటల పాటు డేగ కళ్లతో విమానాశ్రయానికి భద్రత కల్పిస్తున్నారు. స్థానిక శాంతి భద్రతల విభాగం, ఇంటెలిజెన్స్, ఎస్‌బీ పోలీసుల సమన్వయంతో విమానాశ్రయానికి భద్రత కల్పించారు. విమానాశ్రయం చుట్టూ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా భద్రతను పర్యవేక్షిస్తున్నారు.

# మిస్ వరల్డ్ పోటీలకు భద్రత కట్టుదిట్టం.. మే10న గచ్చిబౌలి స్టేడియంలో ఓపెనింగ్ సెర్మనీ

మొదటి పేజీ తరువాయి

ఈవెంట్ నిర్వహిస్తున్న ఏరియాలో భారీ బందోబస్తు ఉంటుందని చెప్పారు. మాదాపూర్ పరిధిలో మొత్తం 500 మంది బందోబస్తులో ఉంటారని అన్నారు. మాదాపూర్ జోన్ పరిధిలో కమ్యూనియల్ క్రిమినల్ హిస్టరీ ఉన్న వ్యక్తులపై నిఘా పెట్టినట్లు చెప్పారు. విదేశాల నుండి వచ్చిన కంటెస్టెంట్స్ ప్రయాణించే రూట్స్ మొత్తం ట్రాఫిక్, లా ఎండ్ ఆర్డర్ పోలీసులు కో ఆర్డినెట్ చేస్తున్నారని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భద్రత పరంగా అన్ని చర్యలు తీసుకున్నామని ప్రెస్ మీట్ సందర్భంగా చెప్పారు.

# పాకిస్థాన్‌కు దెబ్బ మీద దెబ్బ.. క్వెట్టాను స్వాధీనం చేసున్న బలూచిస్థాన్..పాక్ ఆర్మీ పరార్..

**బలూకిస్థాన్ కరపత్రం ప్రతినిధి**



బలూకిస్థాన్ నుంచి ఓ వార్త వెలువడుతోంది. పాకిస్థాన్ సైన్యాన్ని బలూచిస్తాన్ నుంచి తరిమికొట్టామని, క్వెట్టాను తమ ఆధీనంలోకి తీసుకున్నామని బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ పేర్కొంది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది.. క్వెట్టాలోని పాకిస్థాన్ దళాల ఫ్రాంటియర్ కార్ప్స్ ప్రధాన కార్యాలయంపై బలూచిస్థాన్ యోధులు దాడి చేశారు. తాజా నివేదికల ప్రకారం బలూచి తిరుగుబాటుదారులు క్వెట్టాను తమ ఆధీనంలోకి తీసుకున్నారని, పాకిస్థాన్ సైన్యాన్ని అక్కడ నుంచి తరిమేశారని తెలుస్తోంది..

# సరిహద్దులో ఉద్రిక్తతలు.. దిల్లీవ్యాప్తంగా సైరన్‌ల టెస్టింగ్!

భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ ఏదైనా అత్యవసర పరిస్థితులను తలెత్తితే వాటిని ఎదుర్కొనేందుకు ఆయా రాష్ట్రాలు అప్రమత్తమవుతున్నాయి. సరిహద్దు రాష్ట్రాల్లో రాత్రి కరెంటు కట్, స్కూళ్ల మూత, ఉద్యోగులకు సెలవులు రద్దు వంటి చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో భారీ సంఖ్యలో బలగాలను మోహరించడం, కంట్రోల్ రూమ్‌లు, అనేక ప్రాంతాల్లో ఎయిర్ సైరన్ల ఏర్పాటు, మాక్ డ్రిల్స్ నిర్వహించడంలో దేశ రాజధాని నిమగ్నమైంది.

రాజధానిలోని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు కీలక స్థావరాల్లో భారీ భద్రతను ఏర్పాటు చేశారు. రద్దీగా ఉండే మార్కెట్లు, రైల్వే స్టేషన్లు, మాల్స్, పార్కులు, మెట్రో స్టేషన్లలో నిఘాను పెంచారు. ఎటువంటి పరిస్థితులనైనా సమర్థంగా ఎదుర్కొనేందుకు వీలుగా 11 జిల్లాలను సంసిద్ధం చేస్తున్నారు. వీటితోపాటు నగర వ్యాప్తంగా ప్రజలను అప్రమత్తం చేసేందుకు వీలుగా సైరన్లను ఏర్పాటు చేసే పనిలో పడ్డారు.



"సైరన్లను అమర్చుతున్నాం. ఎత్తైన భవనాలపై ఏర్పాటు చేసి, వీటి పనితీరును పరిశీలిస్తున్నాం. రానున్న రోజుల్లో మరిన్ని ప్రదేశాల్లో ఏర్పాటు చేయనున్నాం. 11 జిల్లాల పరిధిలో ఇప్పటివరకు 10 సైరన్లు ఏర్పాటు చేశాం. కొన్ని సైరన్ శబ్దాలు రెండు కి.మీలు, కొన్ని నాలుగు, మరికొన్ని 16 కి.మీ పరిధి వరకు వినిపిస్తాయి" అని దిల్లీ రెవెన్యూ అధికారులు వెల్లడించారు. వీటికి సంబంధించి జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, ఇవి శబ్దం చేసినప్పుడు ఎలా స్పందించాలనే విషయంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.

**పేలుడు పదార్థం నిర్వీర్యం..**

భారత్‌లోని సరిహద్దు జిల్లాలపై పాకిస్థాన్ డ్రోన్, క్షిపణి దాడులకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అమృత్‌సర్‌లోని ఓ గ్రామంలో పంటపొలాల్లో గురువారం పేలని పదార్థాలను అధికారులు గుర్తించారు. అనంతరం సైన్యానికి సమాచారం అందించారు. వాటిని సేకరించిన భారత సైన్యం.. విజయవంతంగా నిర్వీర్యం

# మూడు కేసుల్లో 3.315 కేజీల గంజాయి పట్టివేత..



- మూడు బైకుల స్వాధీనం.. ముగ్గురి అరెస్ట్

**కరపత్రం ప్రతినిధి సంగారెడ్డి :**
సంగారెడ్డి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మూడు కేసులు నమోదు చేసి, 3.315 కేజీల గంజాయితో పాటు ముగ్గురు వ్యక్తులను, మూడు బైకులను స్వాధీనం చేసుకున్నారు. 1.500 కేజీల గంజాయి కేసులో ఎస్సార్ నగర్ కు చెందిన సందీప్ ను అరెస్ట్ చేసి అతడి వద్ద ఉన్న స్కూటీ, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. బీరంగూడకు చెందిన సాయికుమార్, శ్రీకాంత్ ల వద్ద 1.200 కేజీల గంజాయిని పట్టుకొని వారి వద్ద ఉన్న బైకు, రెండు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు.మరో కేసులో 615 గ్రాముల గంజాయిని పట్టుకున్నారు. అతడి వద్ద ఉన్న బైకును కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ మూడు కేసుల్లో ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి సంగారెడ్డి పోలీసులకు గంజాయితో పాటు బైకులను అప్పగించారు. ఈ గంజాయి దాడుల్లో సిఐలు వీణారెడ్డి, బి.గాంధీ, ఎస్ఐలు అనిల్, యాదయ్య, ప్రహ్లాద్, కరీం, గోపాల్, రామారావు, ఉమా, మల్కయ్య, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.మూడు చోట్ల గంజాయిని పట్టుకున్న సంగారెడ్డి ఎక్సైజ్ శాఖ సిబ్బందిని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం, మెదక్ జిల్లా డిప్యూటీ కమిషనర్ హరి కిషన్, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిలు అభినందించారు.

## ఓసి 5ని ఆకస్మిక తనికి చేసిన డైరెక్టర్



**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని మే 09:**
సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్ ఎల్వి సూర్యనారాయణ శుక్రవారం ఓసి 5ని ఆకస్మిక తనికి చేశారు. క్వారీకి వెళ్లి, కోల్, ఓవర్ బర్డన్ పని స్థలాలు, తనకీ, చేసి రక్షణ కోసం తీసుకుంటున్న చర్యలను సమీక్షించి తగు సూచనలు చేశారు. ఈ తనిఖీలో అర్జీ 1 జిఎం లలిత్ కుమార్, ప్రాజెక్ట్ ఆఫీసర్ చంద్రశేఖర్, ప్రాజెక్ట్ మేనేజర్ రమేష్ బాబు, ప్రాజెక్ట్ ఇంజనీర్ రమేష్, అనిల్ గాబలే, సేఫ్టీ ఆఫీసర్ పోనుగోటి శ్రీనివాస్, సర్వేయర్ దిటి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## సారూ బోరు మోటర్ బాబు చేయించండి..



**కరపత్రం ప్రతినిధి అందోలు**
సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం అక్సాన్ పల్లి గ్రామ రైతు వేదిక వద్ద బోరు మోటరు చెడిపోయి నెలలు గడుస్తున్న ఏ ఒక్క అధికారులు పట్టించుకోకపోవడంతో రైతులు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. తాము పండించిన పంటను ఇక్కడే కుప్పలు పోసుకొని కల్లాలు ఏర్పాటు చేసుకున్న తమకు తాగడానికి నీళ్లు లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తమ బాధను పట్టించుకోని బోరు మోటర్ బాగు చేయించాలని రైతులు కోరుతున్నారు.

## హుజూరాబాద్ కి నూతనంగా వచ్చిన సీఐ కరుణాకర్ కి హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల చిరు సన్మానం



**కరపత్రం ప్రతినిధి హుజూరాబాద్, మే 9:**
హుజూరాబాద్ పోలీస్ సర్కిల్‌కు ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన సీఐ కరుణాకర్ ని,హుజూరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మాట్లాడుతూ,హుజూరాబాద్ ప్రాంతంలో శాంతి భద్రతలు మరింత బలోపేతం కావాలని ప్రజల అభిలాష. సీఐ కరుణాకర్ తనదైన శైలిలో పోలీస్ సేవలందించి ప్రజల విశ్వాసాన్ని గెలవాలని ఆశిస్తున్నాం అని పేర్కొన్నారు.సీఐ కరుణాకర్ మాట్లాడుతూ,ప్రజల సహకారం వల్లే శాంతి భద్రతలు నిలబడతాయి. ప్రతి ఒక్కరితో సమన్వయం కలిగి, న్యాయపరమైన విధంగా పనిచేస్తాను అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొల్లూరి కిరణ్ కుమార్ హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి మిడిదొడ్డి రాజు హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి సదానందం మరియు ఉమాపతి రావు తదితరులు పాల్గొన్నడం జరిగింది

# ఆనాటి బతుకెంత మధురం
# పసితనం పసిడి తనం

- మర్రి శంకరయ్య, హైద్రాబాద్

**చిన్నప్పుడు.. బాగా చిన్నప్పుడు..**

రకరకాల బ్రేక్ ఫాస్టులు తెలీవు, డబ్బు ఖర్చు కూడా తెలీదు. అలాగని పొదుపూ తెలియదు. పోల్చుకోవడాలూ తెలియదు, ఆడంబరాలు అసలే తెలియదు.పొద్దు పొద్దున సరిగ్గా ఆరు గంటలకి "ఆ డబల్ రోటీ యో" అంటూ ఒక పొడవాటి రేకు ట్రే లో బన్స్ ని పెట్టుకుని మా వాడకట్టు లో ఒక కుర్రాడు అమ్మేవాడు. అప్పటికే స్నానం చేసి, పూజ చేస్తున్న నాన్న చేతి లో జపమాల పట్టుకుని బయటకొచ్చి ఆ కుర్రాణ్ణి పిలిచేవాడు. నాకూ అక్కకు పావలా కి రెండు బన్ను లు కొనేవారు. అప్పటికే మెలకువ తో ఉన్న దొంగ నిద్ర నటిస్తున్న మేము, చంగున లేచి కూర్చునే వాళ్ళం.పళ్లు తోముకుని, ఫ్రెష్ అయ్యి, ఆ బన్ను నా చేతికెప్పుడిస్తారా అని కూర్చునేవారము.మా అమ్మ పెద్ద గ్లాసులో చాయ్ తో పాటు బన్ను కూడా తెచ్చి, ముందు పెట్టేది.ప్రతి రోజూ పావు లీటర్ బర్రె పాలు మాత్రమే తీసుకునేది అమ్మ. అందులోనే రెండు పూటలా చాయ్ మరియు మజ్జిగ. మరి రంగు, రుచి, చిక్కదనం, గడ్డ పెరుగు అంటే ఏవిటో తెలీదు. వంకలు పెట్టడం తెలియదు.అది బాగాలేదు, ఇదిలాగే ఉండాలి అని కూడా తెలీని అమాయకత్వం.అమ్మ ఏది వడ్డిస్తే అది ఆవురావురంటూ తినేయడం మాత్రమే తెలుసు. మమ్మల్ని చూసి మురిసిపోతూ మొదటి వాయి నాన్న కలిపిచ్చేవారు.ఇక స్కూల్ కి వెళ్ళేటప్పుడు, నిన్న రాత్రి మిగిలిన చద్దన్నం లో నూనె వేసి మిరప్పండు తొక్కో, మామిడి వక్క కారమో,చింతకాయ తొక్కో కలిపి మాకు పెద్ద పెద్ద లడ్డూల్లా చేసి చేతి లో పెట్టేది అమ్మ.గబ గబా తింటూ మధ్యలో కారం ఘాటు తగిలి ఉస్సు ఉస్సు అని సౌండ్స్ చేస్తూ తినేసి స్కూల్ కు వెళ్ళేవాళ్ళం.మధ్యాహ్నం ఒంటిగంటకి ఇంటి బెల్ కొట్టగానే వచ్చేసి ఒకటే కూర లేదా పప్పు చారు



మజ్జిగ తో అమ్మ వడ్డించే భోజనం తినేసి ఒక అయిదు నిమిషాలు కూర్చుని అమ్మని చూసేదాన్ని.అప్పటికే పనంతా ముగించుకొని,ఇల్లు శుభ్రం, అంట్లు, బట్టలు, వంట చేసి, ఇంత భోజనం చేసి విశ్రాంతి దేవత లా చాపలో ఒక మెత్త,తలగడ పై తల ఆనించి హాయిగా సిలోన్ లో వచ్చే పాటల్లో మధ్యలో తన గొంతు కలుపుతూ వింటూ.. విశ్రాంతి తీసుకునేది.మళ్లీ మధ్యాహ్నం స్కూల్ కి వెళ్లి, సరిగ్గా నాలుగ్గంటలకు ఇంటికి రాగానే.. మధ్యాహ్నం మిగిలిన అన్నం కాస్త కలిపి పెట్టి, చాయ్ ఇచ్చేది. అవి కానిచ్చేసి, ఆడుకొవడానికి వీధిలోకెళ్లే వాళ్ళం.మమ్మల్ని చూస్తూ అరుగు మీద గోడకు ఆనుకుని, మా నాన్న కోసం ఎదురు చూస్తూ నుంచునేది అమ్మ. అలా ఆడుకునే మమ్మల్ని చూడటమే ఆమెకి కాలక్షేపం.ఆరింటికి లోపలికెళ్లి దేవుడికి సంధ్య వేళ అని దీపం వెలిగించి, కట్టెల పొయ్యి మీద రాతిరి భోజనం కోసం బియ్యం పెట్టేది.ఈలోపు నాన్న వచ్చేసేవారు.. నాన్న చేతి సంచీలో ఏవుందా అని కాచుకుని చూసేవాళ్ళం. ప్రతిరోజూ సాయంత్రం దేవుడి ఆరగింపు కోసం వస్తూ వస్తూ ఏదో ఒక రకమైన పండు తెచ్చేవారు. అసలు మాకప్పుడు ఎన్ని రకాల పండ్లూ, సలాడ్ లు ఉంటాయో తెలీదు. ప్రతి నెల జీతం రాగానే ఒక కోవా బిళ్ల ల స్వీట్ పాకెట్ తెచ్చేవారు నాన్న. అది కూడా ఆరగింపు చేసి అందరికీ సమానంగా పంచేవాడు నాన్న.ఆయనకేమీ మిగుల్చుకోకుండా."నాన్నా మరి నీకూ" అని అడిగితే.. మీరు తింటే నేను తిన్నట్టే అని నవ్వుతూ తల నిమిరే వారు.ఏదీ ఆశించని ప్రేమ. ఒక స్వచ్ఛత ఆయన కళ్ల లో.మా ఆనందపు మెరుపు నాన్న కళ్ళల్లో కనిపించేది.కాసేపయ్యాక, అమ్మ కోవా బిళ్ల లో సగం నాన్నకిచ్చి చెరి సగం తినేవారు.

**"అమ్మా నీకు సగమే చాలా " అంటే.. "నాన్న తింటే నేను తిన్నట్టే" అనేది.. నవ్వుతూ.**

ఉన్నంత లో తినడం, ఉన్నదాంట్లో పంచుకోవడం, మనకు లేనిది, లేమి అనేదే తెలియకపోవడం.కల్లాకపటం తెలియని కాలం అది.అలా కాలక్షేపంగా మాట్లాడుతూ, రేడియో లో పాడి, పంట కార్యక్రమం అవగానే భోజనాలు, ఆ వెంటనే నిద్ర.నాన్న చేతిపై తలపెట్టి పడుకోవడం,అమ్మ లాలిస్తుంటే ఆదమరచి నిద్ర పోవడం..ఒక బంగారు లోకం అది.ఎంత అందమైన అమాయకమైన బాల్యం. కారణాలు తెలీదు, అంతరాలు, అంతస్తులూ తెలీదు. దోపిడీ తెలీదు, దోచుకో బడడం తెలియదు. వీధిలో ఆడుకునే దోస్తులూ, వచ్చిపోయే బంధువులు, పండక్కి నాన్న తెచ్చే తాను బట్ట లోనుండి అమ్మ కుట్టించిన బట్టలు వేసుకున్నప్పుడు కలిగే మురిపం తప్ప ఇంకే ప్రపంచమూ తెలియదు.ఆ బాల్యపు ఒడిలో, స్వచ్ఛమైన ప్రేమలో, కల్మషం లేని చిరునవ్వు లో మనమెప్పుడూ పసివాళ్ళమే.ఆ పసితనాన్ని కాపాడు కొంటూ బతకడం ఎంత మధురం.వయసుతో పాటు అనవసరపు పెద్దరికాలు, అంతరాలు ఆపాదించుకుంటూ సహజానందాలు కోల్పోవద్దు.

# వంద రోజుల కార్యాచరణ ప్రణాళికా రూపొందించాలి

- రామగుండం కమిషనర్ (ఎఫ్ఏసి) జె.అరుణ శ్రీ



**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**
పారిశుద్ధ్య నిర్వహణతో పాటు అన్ని మున్సిపల్ సేవలను మరింత సమర్దవంతంగా అందించేందుకు వంద రోజుల కార్యాచరణ ప్రణాళికా రూపొందించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమిషనర్ (ఎఫ్ఏసి) జె.అరుణ శ్రీ ఆదేశించారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం వార్డు అధికారులు, రెవెన్యూ, పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ విభాగం సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే వర్షాకాలంలో వరదలు, అంటు వ్యాధుల ను నివారించడానికి నాలాల్లో పూడిక తొలగించి సాఫీగా ప్రవహించేలా చేయడం, ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ, తరలింపు, దోమలు పెరగకుండా నివారించడం తదితర పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఉత్తమ సేవలందించిన పారిశుద్ధ్య సిబ్బందిని గుర్తించి ప్రతి నెలా నగదు అవార్డు ఇవ్వాలని జిల్లా కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ శుక్రవారం కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆదేశించారని వెల్లడించారు. ఆయన ఆదేశాల ప్రకారం ఉత్తమ సేవలందించిన కొందరిని గుర్తించి రెండు వేల నగదు బహుమతి అందజేయడం జరుగుతుందని అన్నారు. వార్డు అధికారులు డివిజన్ స్థాయిలో ప్రణాళికా రూపొందించుకొని మున్సిపల్ సేవలందిస్తున్న తీరు, క్షేత్ర స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, అమలవుతున్న సంక్షేమ పథకాలను పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు నివేదిక సమర్పించాలని అన్నారు. వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటేందుకు అనువైన స్థలాలను గుర్తించాలని అన్నారు. ప్రజలు ఫిర్యాదు చేసే కంటే ముందే సమస్యను వార్డు అధికారులు గుర్తించి పరిష్కరింపజేసే ప్రయత్నం చేయాలని అన్నారు. క్షేత్ర స్థాయి పరిశీలన పూర్తి చేసి ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రతా కార్డుల అర్హుల జాబితా వెంటనే సమర్పించాలని అన్నారు. ఎర్లీ బర్డ్ ఆఫర్ ఐదు శాతం రాయితీతో ఆస్తి పన్ను వసూళ్లలో రామగుండం నగర పాలక సంస్థ ముందంజలో ఉండడానికి వార్డు అధికారులు, సహాయకులు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది సమష్టి కృషి కారణమని అందరినీ అభినందించారు. ఈ సంధర్భంగా ఉత్తమ సేవలందించిన వారికి మేమేంటో బహుకరించి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, ఇఇ రామన్, డిఇఇ హన్మంత రావు నాయక్, ఆర్ ఓ ఆంజనేయులు, ఆర్ఐలు శంకర్ రావు, ఖాజా, సానిటరీ ఇన్స్పెక్టర్ లు కిరణ్, కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

# విపత్తులను సమర్ధవంతంగా ఎదుర్కొంటాం

- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా
- ఎన్టిపిసి పవర్ ప్లాంట్ లో మాక్ డ్రిల్



**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**
అనుకోని ఘటనలు ఏమైనా జరిగినట్లయితే వాటిని సమర్థంగా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం అన్ని వేళలా సన్నద్ధంగా ఉందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా.. రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ ఎన్టిపిసిలోని ఎన్టిపిసి పవర్ ప్లాంట్ లో భద్రత సిబ్బంది తో మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ అకస్మాత్తుగా ఏదైనా ప్రమాద సంఘటన జరిగితే భద్రత సిబ్బంది ఎలా స్పందించాలో ముందు నుంచే అప్రమత్తంలో భాగంగా మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగిందన్నారు. అనుకోని రీతిలో ప్రమాదాలు జరిగిన, అగ్ని ప్రమాదాలు వాటిల్లినా ఎలా వ్యవహరించాలి అనే అంశాలపై రక్షణ దళాలు అప్రమత్తం అయి విపత్కర పరిస్థితుల్లో రక్షణ నిమిత్తం తీసుకోవాల్సిన ముందస్తు చర్యలకు, అక్కడ ఎదురయ్యే పరిస్థితులకు అనుగుణంగా స్పందించవల్సిన తీరుపై మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ కర్ణాకర్, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్, అరవింద్ కుమార్, సీనియర్ కమాండెంట్, ఎస్ ఆంజనేయ రాజు డిప్యూటీ కమాండెంట్, ఓవికె శాస్త్రి- డిప్యూటీ కమాండెంట్, జై కన్వర్- అసిస్టెంట్ కమాండెంట్ ఆకేశ్వర్ సింగ్- అసిస్టెంట్ కమాండెంట్, సీఐఎస్ఎఫ్ అధికారులు, సిబ్బందితో పాటు ఎన్టీపీసీ హెచ్ ఆర్, భద్రతా విభాగం అధికారులు పాల్గొన్నారు.

# నిర్దిష్ట అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్

కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి

నిర్దిష్ట అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.
శుక్రవారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి విస్తృతంగా పర్యటించారు. రైల్వే స్టేషన్ ఎదురుగా వీధి వ్యాపారుల కోసం నిర్మిస్తున్న భవనం, పికే రామయ్య కాలనీలోని రోడ్డు నిర్మాణ పనులు, రాజీవ్ రహదారి వద్ద డ్రైనేజీ పనులు, సి.ఎస్.ఆర్ క్లబ్ వద్ద అగ్నివీర్ శిక్షణ కేంద్రం, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వీధి వ్యాపారుల కోసం నూతనంగా రైల్వే స్టేషన్ ఎదురుగా నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులు కలెక్టర్ పరిశీలించి,



స్థానికులకు ఇక్కడ అవకాశం కల్పించాలని, దీనిని పూర్తి చేసేందుకు అవసరమైన మరో 30 లక్షల రూపాయలను మంజూరు చేస్తూ రెండు నెలల్లో పనులు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.టి.యు.ఎఫ్.ఐ.డి.సి నిధుల ద్వారా పి.కే రామయ్య కాలనీలో నిర్మించిన రొడ్డు నిర్మాణ పనులు, గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో నిర్మిస్తున్న హెచ్.కే.ఆర్. డ్రైనేజీ నిర్మాణ పనులు పరిశీలించి, పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం సి.ఎస్.ఆర్. క్లబ్ జవహర్ నగర్ స్టేడియం పక్కన 126 మంది అభ్యర్థులకు ఉచితంగా అందిస్తున్న శిక్షణ కేంద్రం అగ్ని వీర్ యువ శక్తిని పరిశీలించి అభ్యర్థులకు నాణ్యమైన భోజనం, విద్య, మంచి శిక్షణ అందేలా చూడాలని అన్నారు.రామగుండం పురపాలక కార్యాలయంలో నగర పారిశుధ్యం, అభివృద్ధి, పన్ను వసూలు వంటి పలు అంశాల పై రివ్యూ చేశారు. ఎర్లీ బర్డ్ స్కీం కింద ఆస్తి పన్ను వసూలు రాష్ట్రంలోనే ముందు వరుసలో నిలిచిన రామగుండం నగరపాలక సంస్థ అధికారులను కలెక్టర్ అభినందించారు.రామగుండం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నిర్మిస్తున్న ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి నిర్ణీత సమయంలో పనులు వేగవంతం చేసి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం రామగుండం హెడ్ క్వార్టర్ లోని పెద్ద చెరువు పక్కన ఉన్న 16 ఎకరాల ప్రభుత్వ భూమిని శుభ్రం చేసి మట్టితో నింపాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఇంచార్జి ఆర్.డి.ఓ.సురేష్, ఈ రామన్, తహసిల్దార్ ఈశ్వర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి జిల్లా కేంద్రం లో ఒక విద్యుత్ సామాగ్రి స్టోర్ .....

- ఉప ముఖ్య మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు

కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి

ఐదేండ్ల విద్యుత్ కార్యాచరణ ప్రణాళికల నివేదికల పరిశీలనప్రతి జిల్లా కేంద్రం లో ఒక విద్యుత్ సామాగ్రి స్టోర్ ఏర్పాటుకు ఆదేశాలు 2030 నాటికి గరిష్ట విద్యుత్ డిమాండ్ 24215 మెగావాట్లకు చేరుతుందని అంచనా 2030 నాటికి 511 కు చేరనున్న EHT సబ్ స్టేషన్లు 4031 కు 33/11 కేవీ సబ్ స్టేషన్లు రాష్ట్రము లో 23 సోలరైజ్డ్ మోడల్ గ్రామాలు మరియు రెండు సోలరైజ్డ్ మోడల్ మండలాలు రాష్ట్రంలో పెరుగుతున్న భవిష్యత్ విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని, అన్ని రంగాలకు నాణ్యమైన విద్యుత్ సరఫరాయే లక్ష్యం గా రానున్న ఐదు సంవత్సరాలకు సంబంధించి కార్యాచరణ ప్రణాళిక ను రూపొందించాల్సిందిగా గతంలో తెలంగాణ విద్యుత్ సంస్థల యాజమాన్యాలను గౌరవ ఉప ముఖ్య మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు గారు ఆదేశించడం జరిగింది.
ఈ కార్యాచరణ ప్రణాళిక కు సంబంధించి ఈ రోజు శుక్ర వారం సచివాలయంలో రాష్ట్ర విద్యుత్ సంస్థల యాజమాన్యాలతో ఒక సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న విద్యుత్ శాఖ ముఖ్య కార్యదర్శి, విద్యుత్ సంస్థల సీఎండీలు రానున్న ఐదు సంవత్సరాల్లో నమోదయ్యే డిమాండ్ అంచనాలు, దానికి తగ్గట్టు గా సంస్థలు చేపట్టబోతున్న కార్యాచరణపై నివేదికలు ప్రవేశబెట్టారు.
ముందుగా, విద్యుత్ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ సందీప్ కుమార్ సుల్తానియా, ఐఏఎస్ గారు జెన్ కో, ట్రాన్స్ కో, ఉత్తర & దక్షిణ పంపిణి సంస్థల, రెడ్ కో ల ప్రస్తుత పరిస్థితిని నివేదించారు.01.05.2025 నాటికి ప్రస్తుత కెపాసిటీ 20883 మెగావాట్లు, మొత్తం కాంట్రాక్ట్ కెపాసిటీ తో కలిపి 26183 మెగా వాట్లుగా ఉన్నదన్నారు. ఆర్థిక సంవత్సరం 2030 నాటికి గరిష్ట విద్యుత్ డిమాండ్ 24215 మెగావాట్లకు చేరిద్దని సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ అంచనా వేసిందన్నారు. ఈ డిమాండ్ ను ఎదుర్కొనేందుకు గాను సింగరేణి, NTPC, జెన్ కో వంటి విద్యుత్ ఉత్పాదన సంస్థలు తీసుకుంటున్న చర్యలను నివేదించారు.


ట్రాన్స్ కో చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణ భాస్కర్, ఐఏఎస్ గారు... 2024 లో నమోదయిన గరిష్ట విద్యుత్ డిమాండ్ తో పోల్చుకుంటే ఈ ఏడాది గరిష్ట డిమాండ్ లో 9.8 శాతం పెరిగిందన్నారు. ఈ ఏడాది రాష్ట్రంలో అత్యధిక డిమాండ్ 16877 మెగావాట్లకు చేరుకుంటుందని సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ (CEA) వారు అంచనా వేశారు, కానీ వాస్తవంలో గరిష్ట డిమాండ్ 17162 మెగావాట్లుగా రికార్డు అయ్యిందన్నారు. ప్రస్తుతం తమ ట్రాన్సఫర్మేషన్ కెపాసిటీ 41954 MVA గా ఉన్నదన్నారు. డిసెంబర్ 2023 – మే 2025 లో 3158 MVA కెపాసిటీ జోడించామన్నారు. ప్రస్తుతం 389 గా వున్న EHT సబ్ స్టేషన్ల ను 2030 నాటికి అదనంగా 122 నిర్మించడం ద్వారా 511 కు పెంచేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు.
దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ, ఐఏఎస్ గారు.... సంస్థ పరిధిలో గతేడాది 9862 మెగావాట్లుగా వున్న గరిష్ట డిమాండ్ ఈ ఏడాది 10.48 శాతం పెరుగుదలతో 11017 మెగావాట్లకు పెరిగిందన్నారు. ఈ ఏడాది 10 వేల మెగావాట్ల మైలురాయిని సునాయాసనంగా ఛేదించామన్నారు. తెలంగాణ రాష్ట్రములోనే బహుళ జాతి సంస్థలకు గమ్యస్థానంగా నున్న సైబర్ సిటీ సర్కిల్ పరిధిలో గరిష్ట విద్యుత్ డిమాండ్ గతేడాదితో పోల్చుకుంటే 33.69 శాతం పెరిగిందన్నారు. సంస్థ పరిధిలో గత ఏడాది లో జరిగిన విద్యుత్ వినియోగాన్ని బట్టి, ఆ ప్రాంతాలను నాలుగు కాటగిరీలుగా విభజించమన్నారు. ఐదేండ్ల కార్యాచరణ కు సంబంధించి నూతనంగా 5330 MVA కెపాసిటీ కలిగిన 410 33/11 కేవీ సబ్ స్టేషన్ల నిర్మాణానికి తగు ఏర్పాట్లు చేశామన్నారు.
ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వరుణ్ రెడ్డి, ఐఏఎస్ గారు.... సంస్థ పరిధిలో గతేడాది 5816 మెగావాట్లుగా వున్న గరిష్ట డిమాండ్ ఈ ఏడాది 6281 మెగావాట్లకు పెరిగిందన్నారు. మంచిర్యాల జిల్లాలో అత్యధికంగా గరిష్ట డిమాండ్ 24.64 శాతం పెరిగిందన్నారు. తమ సంస్థ పరిధిలో కూడా డిమాండ్ పెరుగుతున్న ప్రాంతాలను మూడు కేటగిరీలుగా విభజించమన్నారు. ఐదేండ్ల కార్యాచరణ కు సంబంధించి నూతనంగా 1710 MVA కెపాసిటీ కలిగిన 342 సబ్ స్టేషన్ల నిర్మాణానికి తగు ఏర్పాట్లు చేశామన్నారు.
రెడ్ కో వైస్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి అనిల గారు ... ప్రస్తుతం తెలంగాణాలో 7913 మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం గల ప్లాంట్లు ఉన్నాయని, 2030 నాటికి 19874 మెగావాట్లకు చేరేలా చర్యలు తీసుకున్నామన్నారు. దీనికి తోడు తెలంగాణ క్లీన్ & గ్రీన్ ఎనర్జీ పాలసీ లో భాగంగా డిస్ట్రిబ్యూటెడ్ రేనేవబుల్ ఎనర్జీ, విండ్ ఎనర్జీ, ఎనర్జీ స్టోరేజ్ సొల్యూషన్, జియో థర్మల్, EV ఛార్జర్స్, గ్రీన్ హైడ్రోజన్ వంటి విభాగాల్లో సైతం రాణించేలా కృషి చేస్తున్నామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం లో రాష్ట్రంలోని 23 గ్రామాలను మరియు రెండు మండలాలను పూర్తిగా సౌర విద్యుద్దీకరణ మోడల్ గ్రామాలుగా రూపొందించనున్నామన్నారు. ప్రభుత్వ భవనాలు, ప్రభుత్వ పాఠశాలలను పూర్తిగా సోలరైజేషన్ చేసేలా ప్రణాళికలు రూపొందించామన్నారు.
ఐదేండ్ల కార్యాచరణ నివేదికలను నిశితంగా పరిశీలించిన గౌరవ ఉప ముఖ్య మంత్రి గారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం పలు అంతర్జాతీయ సంస్థలకు ప్రముఖ గమ్యస్థానంగా ఎదుగుతోంది. ఇటీవల, పలు అంతర్జాతీయ టెక్నాలజీ, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఫార్మాస్యూటికల్ మరియు మాన్యుఫాక్చరింగ్ సంస్థలు తమ కార్యకలాపాలను తెలంగాణలో విస్తరిస్తున్నాయి. రాష్ట్రము లో అంచనాలకు మించి విద్యుత్ డిమాండ్ నమోదవుతున్నది. గతేడాదితో పోల్చుకుంటే గరిష్ట డిమాండ్ దాదాపు 10 శాతం పెరిగినా సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ వుద్యోగులందరూ అహర్నిశలు కృషి చేస్తున్నారని వారిని అభినందించారు.
భవిష్యత్ తరాలకు సైతం నాణ్యమైన విద్యుత్ సరఫరా నిత్యం అందుబాటులో ఉండేందుకు ఇప్పటి నుండే కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, విద్యుత్ సంస్థల కార్యాచరణ విజయవంతంగా పూర్తి చేయడానికి తమ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని తెలిపారు.
దీనికి తోడు ఇప్పటి వరకు కేవలం ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో మాత్రమే అందుబాటులో వుండే విద్యుత్ సామాగ్రి స్టోర్ లు, నూతనంగా ఏర్పాటు చేసిన ప్రతి జిల్లా కేంద్రంలో ఒక విద్యుత్ స్టోర్ ఏర్పాటు చేయాల్సిందిగా సీఎండీ లను ఆదేశించారు.
ఈ సమీక్షా సమావేశంలో విద్యుత్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఐఏఎస్, తెలంగాణ ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, ఐఏఎస్, దక్షిణ డిస్కం సీఎండీ శ్రీ ముషారఫ్ ఫరూఖీ, ఐఏఎస్, ఉత్తర డిస్కం సీఎండీ వరుణ్ రెడ్డి ఐఏఎస్, ట్రాన్స్ కో జేఎండీ శ్రీనివాస రావు, IRAS (retd.), రెడ్ కో VC & MD శ్రీమతి అనిల, విద్యుత్ సంస్థల ఇంచార్జి డైరెక్టర్ లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గాంధీభవన్,హైదరాబాద్ నుండి యుద్దానికి సిద్ధం

-మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి

భారత్–పాకిస్థాన్ ల మధ్య ఏర్పడిన యుద్ద వాతావరణంలో తన అవసరమని భావిస్తే యుద్ధంలో పాల్గొనడానికి తాను సిద్ధంగా ఉన్నానని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.
భారత వైమానిక దళంలో పని చేసిన తాను మిగ్–23 వంటి యుద్ద విమానాలు నడిపిన ఫైటర్ పైలెట్ గా పనిచేసిన అనుభవం తనకుందని ఆయన తెలిపారు.
అదే అనుభవంతో తాజాగా రెండు దేశాల మధ్యన ఏర్పడ్డ ఉద్రిక్తత వాతావరణంలో తన సేవలు అవసరమనుకుంటే వెనక్కి తగ్గేది లేదని ఆయన సుస్పష్టం చేశారు.
శుక్రవారం సాయంత్రం గాంధీభవన్ లో విలేకరులతో జరిగిన చిట్ చాట్ లో ఆయన పాల్గొన్నారు.
తాను 16 ఏళ్ల వయసులోనే సాయుధ దళాల్లో చేరిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.1982 నాటికే మిగ్–21వంటి యుద్ద విమానాలు నడపడంతో పాటు తరువాత



క్రమంలో మిగ్–23 యుద్ద విమానాలను సమర్ధ వంతంగా నడిపినట్లు ఆయన తెలిపారు.
మిగ్–23యుద్ద విమానం రెండింతల వేగంతో దూసుకు పోయే యుద్ద విమానంగ ప్రసిద్ధి చెందిందని ఆయన తెలిపారు.
20 ఏళ్ల వయస్సులోనే భద్రతా సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న ఉత్తరప్రదేశ్, శ్రీనగర్, అమృతసర్ వంటి ప్రాంతాల్లో పని చేసినట్లు ఆయన తెలిపారు.
తాజాగా కాశ్మీర్ లో జరిగిన ఘటన పై ఆయన స్పందిస్తూ మతం పేరుతో జరిగే హింసాత్మక చర్యలను సంఘటితంగా ఖండించాలని ఆయన దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. పాకిస్థాన్ అండతో జరిగిన ఈ ఉగ్రవాద చర్యను యావత్ భారతదేశం ముక్తకంఠంతో ఖండించిందన్నారు.
లష్కరే తోయిబాబకు చెందిన గ్రూప్ జరిపిన దుశ్చర్యకు ప్రతిగా భారతదేశానికి ప్రతిస్పందించాల్సిన హక్కు ఉందని ఆయన తేల్చిచెప్పారు.తాజాగా భారత ప్రభుత్వం చేపట్టిన చర్యలు అందుకు నిదర్శనమన్నారు.
కాశ్మీర్ సమస్య పరిష్కారానికి ఆపరేషన్ సిందూర్ పేరుతో రఫెల్ జెట్లు,డ్రోణులు వినియోగించడాన్ని ఆయన సమర్ధించారు.పాక్ ఆక్రమిత భూభాగాన్ని కాశ్మీర్ లో కలుపుకోవడమే ఈ సమస్యకు ముగింపు అని,ఇది నా వ్యక్తిగత అభిప్రాయమన్నారు.జమ్మూలో జరిగిన దాడిపై భారత్ స్పందించడాన్ని ఆయన సమర్ధిస్తూనే భవిష్యత్ లో ఈ తరహా దాడులు ఉత్పన్నం అయితే పాకిస్థాన్ కు ఏ దేశం సైనిక సహాయం అందించదన్నారు.
యుద్ధమే వస్తే ఏర్పడే పరిస్థితి ఏమిటి అన్న ప్రశ్నకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందిస్తూ పూర్తి స్థాయిలో యుద్ధం వస్తే యుద్ధం లో పాల్గొనడానికి సిద్ధంగా ఉన్నానని ఆయన స్పష్టం చేశారు.

# ప్రపంచ సుందరి 2025 ప్రారంభ ఉత్సవాలు:::

## భాషా సాంస్కృతిక శాఖ

- సకల కళల ఖజానా, తెలంగాణ!
- సర్వ సంస్కృతుల నజరానా, తెలంగాణా!!

మహేందర్ కూరపాటి, కరపత్రం ప్రతినిధి

సంస్కృతి, సౌందర్యం రెండింటి మేళవింపుగా ప్రపంచ సుందరి 2025 ఉత్సవాలను తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సందర్భంలో తెలంగాణ సంస్కృతి, కళలు, సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా చక్కని కార్యక్రమాలను భాషా సాంస్కృతిక శాఖ రూపొందించి అమలు పరుస్తోంది.

ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణా కు చెందిన వివిధ రకాల జానపద, గిరిజన, శాస్త్రీయ కళలు, హైదరాబాది దక్కని కళారూపాలను ఈ ఉత్సవాలలో సమ్మిళితం చేసి ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ ఖ్యాతి ని, సాంస్కృతిక వైభవాన్ని చాటి చెప్పే ప్రయత్నం చేస్తున్నారు.

ప్రపంచ దేశాల నుంచి హైదరాబాద్ నగరానికి విచ్చేసే సుందరీమణుల ఆహ్వానం కోసం రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో ఈనెల 3వ తారీఖు నుంచి 9వ తారీఖు వరకు కూచిపూడి, భరతనాట్యం, పేరిణి, కథక్, డప్పులు, బాజాభజంత్రీలు, మంగళ వాయిద్యాల తో కూడిన బృందాలతో స్వాగతం పలికేలా ఏర్పాటు చేయడం జరిగింది. 24 గంటల పాటు అందుబాటులో ఉండి ఈ కళాకారులు ఎయిర్పోర్టులో ప్రపంచ సుందరి పోటీలకు విచ్చేస్తున్న సుందరీమణులకు స్వాగతం పలకడం జరిగింది. వారందరూ తెలంగాణ నేల మీద, హైదరాబాదులో కాలిడగానే కుంకుమ తిలకం దిద్ది, హారతులతో వారికి స్వాగతం పలకడం జరిగింది.

ఇక మే 10వ తారీకున గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో అత్యంత వైభవంగా జరుగుతున్న ప్రపంచ సుందరి ప్రారంభోత్సవ వేడుకలలో తెలంగాణ సంస్కృతి, కళలు ఆకట్టుకునేలా రూపొందించడం జరిగింది. వాటిలో మొదట తెలంగాణ రాష్ట్ర గీతం ఆలాపనతో ప్రారంభం అవుతాయి. లోక కవి డాక్టర్ అందెశ్రీ గారు రచించిన ఈ గీతానికి, ఆస్కార్ పురస్కార గ్రహీత ఎం.ఎం.కీరవాణి గారు సంగీతాన్ని సమకూర్చగా, ఈ పాటని ఈ ప్రపంచ సుందరి వేడుకలలో ప్రముఖ గాయకుడు, శిక్షకుడు శ్రీ కొమాండూరి రామాచారి గారి శిష్య బృందం 50 మంది బృంద గీతంగా ఆలపిస్తారు.

ఆ తర్వాత కాకతీయుల కాలం నుండి తెలంగాణ శాస్త్రీయ నృత్య రీతిగా ఖ్యాతి గడించిన పేరిణి నాట్య ప్రదర్శన అత్యంత వైభవంగా జరగనుంది. 250 మంది మహిళా కళాకారిణులు పేరిణి లాస్య సంప్రదాయాన్ని అనుసరించి ఈ నృత్యాన్ని ప్రదర్శించబోతున్నారు. దీనికి శ్రీ పేరిణి సందీప్ నృత్య దర్శకత్వం వహించగా, ప్రముఖ సంగీత నిపుణుడు ఫణి నారాయణ గారు స్వరాలు సమకూర్చడం జరిగింది. దాదాపు పది నిమిషాల పాటు జరిగే ఈ పేరిణి నాట్యం లో సౌందర్యం, సంస్కృతి, స్త్రీల సాధికారత అంశాలు ప్రధానంగా ఉదహరించడం జరిగింది. దాంతోపాటు కళాకారులు అందరూ కలిసి నక్షత్రం ఆకారం లో, సీతాకోకచిలుక ఆకారాన్ని, అలాగే మిస్ వరల్డ్ లోగో ఆకృతిని కూడా తమ విన్యాసాల లో భాగంగా ప్రదర్శిస్తారు.

ఆ తర్వాత ప్రపంచ దేశాల నుంచి విచ్చేసిన సుందరీమణుల పరిచయ కార్యక్రమానికి ప్రారంభ సూచికగా, ఖండాల వారీగా తెలంగాణ జానపద, గిరిజన కళారూపాల ప్రదర్శనలతో ప్రారంభమవుతాయి. వాటిలో భద్రాచలం గోదావరి పరివాహక ప్రాంతానికి పట్టుగొమ్మగా నిలిచిన కొమ్ము కోయ కళాకారులు శ్రీ రామకృష్ణ బృందం ప్రదర్శన ఉంటుంది. ఆ తర్వాత ఆదిలాబాద్ ప్రాంతం నుంచి గోండు జాతి ప్రజల విశిష్ట కళారూపం గుస్సాడీ కళా ప్రదర్శన శ్రీ కత్లే శ్రీధర్ బృందంతో మరొక ఖండానికి సంబంధించిన సుందరీమణులు వేదిక కి పరిచయం అవుతారు. అలాగే తెలంగాణ జానపద సంప్రదాయానికి నిలువెత్తు నిర్వచనంగా నిలిచే డప్పులు ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ యువ పురస్కార గ్రహీత శ్రీ అందే భాస్కర్ బృందంతో, తెలంగాణ గిరిజన వైభవానికి ప్రతీకగా నిలిచే బంజారా మహిళల విన్యాసాలు శ్రీమతి స్వప్న బృందంతో ప్రదర్శనకి వస్తాయి. ఆ తర్వాత తెలంగాణ గ్రామీణ పల్లె జీవన ప్రతీకగా నిలిచిన ఒగ్గుడోలు కళా విన్యాసాలు ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ యువ పురస్కార గ్రహీత శ్రీ చౌదరపల్లి రవి కుమార్ బృందంచే ప్రదర్శితమవుతోంది.ఈ కళారూపాలు అన్నింటి మేళవింపుగా ముగింపు ఉంటుంది.

ఇలా సౌందర్యం, సంస్కృతి రెండు కలగలిసిన వేడుకగా ఈ ప్రారంభోత్సవ సంబరాలు ప్రత్యేకంగా రూపొందించబడ్డాయి.

# శంకర్ గౌడ్ గారి చిత్రపటానికి ఘన నివాళులు




మహేందర్ కూరపాటి, కరపత్రం ప్రతినిధి

మా రాజకీయ గురువర్యులు తెలంగాణ మలి దశ ఉద్యమ కారులు కీ శే : శ్రీ కొండకల్ శంకర్ గౌడ్ గారి 56వ జయంతి సందర్బంగా శుక్రవారం రోజున శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు శంకర్ గౌడ్ గారి చిత్రపటానికి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెన్నం రాజు, అంజమ్మ, దారుగుపల్లి నరేష్,పెద్దగోని రమేష్ గౌడ్,ఆకుల యాదగిరి, బురాన్, బాలమణి, మాధవి, సుగుణ తదితరులు పాల్గొనడం జరిగింది.

# సచివాలయంలో శాంతి భద్రతలపై మీటింగ్

కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన మొదలైన హై లెవెల్ కమిటీ మీటింగ్ సమావేశానికి మంత్రులు దుదిల్ల శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, సిఎస్ రామకృష్ణారావు, సీఎవో స్పెషల్ సిఎస్ జయేష్ రంజన్, డిజిపి జితేందర్, పోలీస్ కమిషనర్లు సివి ఆనంద్, అవినాష్ మహంతి, సుధీర్ బాబు హాజరయ్యారు
డిఫెన్స్ మాక్ డ్రిల్ శాంతి భద్రతలు మరియు రక్షణకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారుఇతర రాష్ట్రాల్లో ఉన్న తెలంగాణకు సంబంధించిన విద్యార్థులు ఆందోళన గురి కాకుండా ఉండడానికి వారికి నిత్యం సమాచారం అందించడానికి ఢిల్లీలోని తెలంగాణ భవన్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయించారు

# ఆపరేషన్ సిందూర్ సమయంలో కాంగ్రెస్ పార్టీని కొంత మంది డామేజ్ చేయాలని చూస్తున్నారు

గాంధీభవన్ లో ప్రెస్ మీట్ లో మాట్లాడిన భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి

ఆపరేషన్ సిందూర్ సమయంలో కాంగ్రెస్ పార్టీని కొంత మంది డామేజ్ చేయాలని చూస్తున్నారని కాంగ్రెస్ ఆపరేషన్ సిందూర్ కు వ్యతిరేకమన్నట్లు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉండే దూరదర్శన్ చానల్ లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఖర్గే,ప్రతాప్ సింగ్ ఫొటోలతో ప్రసారం చేశారన్నారు జాతీయ కాంగ్రెస్ పరువునష్టం దావా వేసిందని పాకిస్థాన్ పై భారత్ మొదలు పెట్టిన ఉగ్రవాద వ్యతిరేక చర్యలను కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తుంది దేశ వ్యాప్తంగా త్రివిధ దళాలకు మద్దతుగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ర్యాలీ చేశాంఅనితెలంగాణ లో సీఎం రేవంత్ రెడ్డి త్రివిధ దళాలతో ర్యాలీ చేశారుపార్టీలకు అతీతంగా త్రివిధ దళాలు తీకునే నిర్ణయానికి కాంగ్రెస్ మద్దతు ఇస్తుందిఇప్పటికి 4 సార్లు పాకిస్థాన్ తో మనకు యుద్ధం జరిగిందన్నారు




యుద్ధం జరిగిన మూడు సార్లు దేశంలో కాంగ్రెస్ అధికారంలో ఉంది1947 జవహర్ లాల్ ప్రధాన మంత్రి గా నెహ్రూ ఉన్నాడని1971 బంగ్లాదేశ్ ప్రత్యేక దేశం కోసంఈస్ట్ పాకిస్తాన్ పై ఇందిరా గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు యుద్ధం జరిగింది1999 వాజపేయి ప్రధానిగా ఉన్నప్పుడు కార్గిల్ యుద్ధం జరిగుందికాంగ్రెస్ అన్ని విధాలుగా సహకరించిందన్నారుసోఫియా ఖురేషి,యువీక సింగ్ ఇద్దరు మహిళలు యుద్ధంలో పాల్గొన్నారుఇద్దరు మహిళలు ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్థాన్ ను ఎటాక్ చేయడం దేశం గర్విస్తుంది ఏప్రిల్ 25న IMF 7బిలియన్ డాలర్ల లోన్ సాంక్షన్ చేయాలని చుస్తే ,పాకిస్థాన్ IMF తో ఉగ్ర చర్యలకు పడుతుందని కాంగ్రెస్ నేత జైరాం రమేష్ అలర్ట్ చేసారు.. కాంగ్రెస్ ఎప్పుడు యుద్ధం సమయంలో ప్రజలకు మంచి జరగాలని కోరుకుంటుందన్నారు